# ఉద్యమకారులకు అండగా ప్రభుత్వం

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మంమయూరిసెంటర్:** అమరుల త్యాగం, కేసీఆర్ దీక్ష ఫలంతో ఏర్పడిన ఈ తెలంగాణ రాష్ట్రంలోని మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం అండగా ఉండడంతో పాటు వారిని గుండెల్లో పెట్టి చూసుకుంటానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం మలిదశ ఉద్యమకారుడు పానుగోటి సంపత్ మంత్రి పువ్వాడను కలిసిన సందర్భంగా.. సంపత్‌ను శాలువాతో సత్కరించి మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సమయాన అక్రమ కేసులు పెట్టి ఖమ్మం జైలుకు తీసుకువచ్చినప్పుడు కేసీఆర్ ప్రధాన ముద్దాయి కాగా.. సంపత్ రెండో ముద్దాయిగా ఉన్నారని గుర్తుచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా ఏక ధాటిగా పదకొండేళ్ల పాటు పని చేసి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మూడేళ్లు పని చేసి ఇరవై ఏళ్ల తన జీవితాన్ని జైలు గోడల మధ్యలో గడపడం గర్వించదగ్గ విషయమన్నారు. 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఖమ్మంలో విద్యార్థి ఉద్యమాన్ని ముందుండి నడిపించారని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ టీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగోటి సంపత్ మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికలల్లో పువ్వాడ అత్యధిక మెజార్టీ సాధించేలా అహర్నిశలు కష్టపడతామని, అందుకు వచ్చే నెలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మలి దశ తెలంగాణ విద్యార్థి యువజన ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ఉద్యమకారులు కామేష్, మురళి, విజయ్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


సంపత్‌ను సన్మానిస్తున్న మంత్రి పువ్వాడ

### మంత్రిని కలిసిన పురుగు మందుల అసోసియేషన్ నాయకులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు..

**ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మం సహకార నగర్:** ఖమ్మం పురుగుమందుల అసోసియేషన్ నాయకులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు గురువారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న సాధారణ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పువ్వాడను సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యాన అసోసియేషన్ నాయకులు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పురుగు మందుల అసోసియేషన్ నాయకులు మనోహర్, పునుకొల్లు రామబ్రహ్మం, పృథ్వీ, మౌని, శ్రీమాన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సుధాకర్, రవీంద్రనాథ్, రవికుమార్, ప్రైవేట్ స్కూల్స్ సంఘం అధ్యక్షుడు రామచంద్రరావు, ప్రైవేట్ స్కూల్స్ బాధ్యులు వంగా సాంబశివారెడ్డి, కేసా వీరన్న, ఐవీ రమణారావు, రవిమారుత్, శ్రీకాంత్, భాస్కర్, అప్పారావు, ఆర్‌వీ నాగేంద్రకుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే..

**ఖమ్మం సహకారనగర్:** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను ప్రకటించగా... టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్‌రెడ్డి రూపొందించిన వాల్‌పోస్టర్లను మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి ఆవిష్కరించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మానుకొండ రాధాకిషోర్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో రేణుకాచౌదరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ డిక్లరేషన్ పోస్టర్ల ద్వారా ప్రజలకు పార్టీ విధి, విధానాలు తెలుస్తాయని, ఈ సారి రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడవల్లి కృష్ణ, సభ్యులు రామ్మూర్తి నాయక్, కట్ల రంగారావు, వెంపటి రంగారావు, కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ జలీల్, మండెపుడి అప్పారావు, పోటు లెనిన్, పోటు అభిలాష్ చౌదరి, ఉమా మహేశ్వర గుప్త, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రేణుకా చౌదరి

### పరామర్శ..

**ఖమ్మం సహకారనగర్:** కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముస్తాఫా, కార్పొరేటర్ రఫీదా బేగంల కుటుంబాన్ని మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి గురువారం పరామర్శించారు. ముస్తాఫా తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### పోస్టర్లు ఆవిష్కరణ..

**ఖమ్మం సహకారనగర్:** బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావీద్ ఆరోపించారు. ఈమేరకు నగర కమిటీ ఆధ్వర్యాన రూపొందించిన బ్రోచర్లను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆయా పార్టీల నాయకులు ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. నాయకులు మలిదు వెంకటేశ్వర్లు, రబ్బానీ, కొంటిముక్కల నాగేశ్వరరావు, సయ్యద్ గౌస్, ఏలూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### గుడిసెలు కూల్చడం దుర్మార్గం

**ఖమ్మంమయూరిసెంటర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గోదావరి నది పరీవాహక ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో వేసుకున్న 300 గుడిసెలను పోలీసులు కూల్చివేసి, దాడి చేయడం దారుణమని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఒక ప్రకటనలో ఖండించారు. దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు కూడా ఖండించాలని కోరారు. ఇళ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామన్న సీఎం కేసీఆర్.. ఇళ్లు ఇవ్వకపోగా.. పేదలు వేసుకున్న గుడిసెలను దౌర్జన్యంగా కూల్చడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దౌర్జన్య విధానాలు మాని గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### నిరుపేద కుటుంబానికి అండగా 'అమ్మ'


బియ్యం అందిస్తున్న ట్రస్టు సభ్యులు

**నేలకొండపల్లి:** మండలంలోని నాచేపల్లి గ్రామానికి చెందిన గోగుల పుల్లయ్య అద్దె ఇంట్లో ఉంటుండగా.. ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక అమ్మ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఆ కుటుంబానికి గురువారం 55 కిలోల బియ్యంతో పాటు ఇంటి నిర్మాణం కోసం మెగ రాళ్లు, రేకులు అందించి చేయుతనిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ట్రస్టు సభ్యులను అభినందించారు.

### టీ టీడీపీ అధ్యక్షుడితో భేటీ


జానేశ్వర్‌తో మాట్లాడుతున్న నాయకులు

**ఖమ్మంఅర్బన్:** టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను జిల్లా నాయకులు గురువారం హైదరాబాద్‌లో కలిశారు. టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తదితరులు ఆయనను కలిసి వచ్చే ఎన్నికలపై చర్చించారు. ఆతర్వాత రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నాయకుడు చెరుకూరి చలపతిరావును పరామర్శించారు. నాయకులు మల్లాది హన్మంతరావు, రావుట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ఖమ్మంరూరల్:** మండలంలోని తల్లంపాడు ఉన్నత పాఠశాలకు కోరమాండల్ కంపెనీ వారు వితరణ చేసిన వాటర్ ప్లాంట్‌ను గురువారం కంపెనీ వరంగల్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల దాహార్తి తీర్చడానికి ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమణ, మండల ఉపాధ్యక్షుడు గుడిబోయిన దరగయ్య, బరిగెల రాంమూర్తి, వి.ఉపేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు గ్లాసులు పంపిణీ


గ్లాసులతో లయన్స్ క్లబ్ బాధ్యులు

**ఖమ్మంఅర్బన్:** నగరంలోని 14వ డివిజన్ గొల్లగూడెం(వెలుగుమట్ల) ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు రాగిజావ తాగుట కోసం గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యాన లయన్ గల్లా శ్రీరామ్ ఆర్థిక సాయంతో రూ.4వేల విలువైన 100 స్టీలు గ్లాసులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వలరాజు, క్లబ్ ప్రెసిడెంట్ టి.కృష్ణారెడ్డి, వి.హనుమంతరావు, సెక్రటరీ జి. జనార్ధనరావు, ట్రెజరర్, లయన్ సభ్యులు ఓ.విశ్వేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, చందా సుదర్శనరావు, హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | గాండీవ అర్జున |
| వినోద | జైలర్ |
| సాయిరాం | బెదురులంక 2012, జైలర్ |
| ఆదిత్య | కింగ్ ఆఫ్ కొత్త |
| శ్రీనివాస | భోళా శంకర్ |
| సుందర్ | దక్ష, రెంట్(నాట్ ఫర్ సేల్) |

- ఖమ్మంగాంధీచౌక్

# రసాభాసగా సర్వసభ్య సమావేశం


అధికారిని ప్రశ్నిస్తున్న జెడ్పీటీసీ, పక్కన వైస్ ఎంపీపీ, ఎంపీడీఓ , తహసీల్దార్

**రఘునాథపాలెం:** మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై గురువారం వైస్ ఎంపీపీ గుత్తా రవి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం రసాభాసగా జరిగింది. ఓ పశు వైద్యాధికారిని పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు నిలదీయగా.. అలిగి సమావేశం నుంచి వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళితే.. రఘునాథపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీటీసీ ప్రియాంక, ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ లూథర్ విల్సన్ హాజరయ్యారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సూర్యాతండా సర్పంచ్ సక్రునాయక్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం శాఖల వారీగా మూడు నెలల కాలంలో మండలంలో చేపట్టిన కార్యకలాపాల గురించి అధికారులు సమావేశంలో వివరించారు. కాగా, పశు సంవర్ధక శాఖకు సంబంధించి ఇన్‌చార్జ్ పశు వైద్యాధికారి క్రాంతికుమార్ ఆ శాఖ ఆధ్వర్యాన మండలంలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించే సమయాన వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఇతర ప్రజాప్రతినిధులు గొర్రెల పంపిణీలో భాగంగా మండలంలోని మంచుకొండలో 21 మంది లబ్ధిదారులకు, చిమ్మపుడిలో ఐదుగురికి గొర్రెలు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపి ఒక్క మంచుకొండకే 21 మందిని ఎలా ఎంపిక చేశారని ప్రశ్నించారు. అలాగే వి. వెంకటాయపాలెంలో 129 మంది గొర్రెల పథకానికి సంబంధించి రూ.45 వేలు డీడీలు తీసి సంవత్సరం దాటినా.. ఇంత వరకు గొర్రెలను పంపిణీ చేయలేదని ఎంపీటీసీ యరగర్ల హన్మంతరావు అధికారి దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో సదరు అధికారి అలిగి తాను ఇన్‌చార్జ్‌ను మాత్రమేనని చెప్పి వెళ్లిపోయాడు. ఆ అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సమావేశంలో పాల్గొన్న అధికారులకు వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించి నివేదికలను వివరించారు. ఎంపీటీసీలు కళింగరెడ్డి, మద్దినేని రజిని, సుజాత, సర్పంచ్‌లు బండి వెంకన్న, బానోత్ మంగమ్మ, మీరా సాహెబ్, ఎంఈఓ శ్రీనివాస్, ఏఓ భాస్కర్‌రావు, పీఆర్ ఏఈలు, సీడీపీఓ కవిత, వైద్యాధికారిణి సంధ్యారాణి, ఏపీఎం శారద, సూపరింటెండెంట్ జానివియా, యూడీసీ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# టేకు మొక్కల పెంపకం ఉత్తమం

**ఖమ్మంరూరల్:** పంట చేల గెట్లపై టేకు మొక్కల పెంపకం ఎంతో ఉత్తమమని ఏడీఏ విజయ్‌చంద్ర అన్నారు. మండలంలోని కస్నాతండా, ఆరేకోడు గ్రామాల్లో ఆయన పర్యటించి రైతులకు అవసరమైన టేకు మొక్కలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపి వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. వీటిని నాటడం వల్ల విండ్ బ్రేక్ లాగా పని చేస్తాయని, ఎక్కువ గాలులు వీచినప్పుడు పంట పడిపోకుండా కాపాడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ వి.నాగేశ్వరరావు, ఏఈఓలు ఎం.ఆదర్శ్, శ్రీకావ్య, కార్యదర్శి రాజశేఖర్, మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏడీఏ విజయ్‌చంద్ర

# ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ

**ఖమ్మంమయూరిసెంటర్:** ఖమ్మం డీమార్ట్ ఆటో అడ్డాలో ఆటో డ్రైవర్లకు గురువారం నామా ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యాన ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ అందజేసి, ఎంపీ నామా నాగేశ్వరరావు అందరివాడయ్యారని ట్రస్ట్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, విశ్రాంత విద్యాధికారి అవినేని శేషయ్య, నామా సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, అడ్డా ఆటో డ్రైవర్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మిరియాల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


యూనిఫామ్ పంపిణీ చేస్తున్న ట్రస్ట్ బాధ్యులు

# చంద్రయాన్ విజయోత్సవ ర్యాలీ..

ఇస్రో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రయాన్–3 విజయవంతంపై గురువారం పలు మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యాలు చంద్రయాన్–3 విశిష్టతను తెలియచేయటంతో పాటు ర్యాలీ నిర్వహించి దేశం యొక్క గొప్పతనాన్ని తెలియచేసేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు.

– ఖమ్మం సహకారనగర్/రఘునాథపాలెం/ఖమ్మంరూరల్


ఖమ్మంరూరల్: జాతీయ జెండాలు ప్రదర్శిస్తున్న ప్రియదర్శిని ఇంజనీరింగ్ విద్యార్థులు


రఘునాథపాలెం: వీవీపాలెం పాఠశాల ఆవరణంలో విజయోత్సవ సంబరాలు


ఖమ్మంసహకారనగర్: ర్యాలీ నిర్వహిస్తున్న విన్‌ఫీల్డ్ స్కూల్ విద్యార్థులు

### కళాకారుల వేదిక 'నెల నెలా వెన్నెల'


మాట్లాడుతున్న నాగబత్తిని రవి,తదితరులు

**ఖమ్మంగాంధీచౌక్:** కళాకారులకు, కళలకు 'నెల నెలా వెన్నెల'వేదికగా విరాజిల్లుతోందని నిర్వాహకులు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్, కళా సాంస్కృతిక సంస్థ(ఆర్క్స్) కార్యదర్శి అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిని రవి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానందంలు తెలిపారు. ఈ నెల 27న నిర్వహించనున్న నెల నెలా వెన్నెల 6వ వార్షికోత్సవ నిర్వహణ కార్యక్రమాలపై గురువారం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, దాతల సహకారంతో కనుమరగవుతున్న నాటక రంగాన్ని సజీవంగా నిలిపేందుకు ప్రతి నెలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం సాయంత్రం నిర్వహించే ఈ కార్యక్రమంలో పలువురికి సన్మానాలు, నాటికలు, గీతాలాపనలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్క్స్ సంస్థ అధ్యక్షుడు మోటమర్రి జగన్మోహన్‌రావు, ప్రజా నాట్యమండలి అధ్యక్షుడు నామా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు నమోదును విజయవంతం చేయండి


మాట్లాడుతున్న తహసీల్దార్ శ్వేత

**నేలకొండపల్లి:** ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేలకొండపల్లి తహసీల్దార్ ఎస్.శ్వేత సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం బూత్ లెవల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్ల పేర్లు మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. ఈ నెల 26, 27 తేదీల్లో ఓటు నమోదు కార్యక్రమంతో పాటు ఈవీఎంలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

### షర్మిలను కలిసిన వైఎస్సార్ అభిమాని


షర్మిలతో సైదులు

**ఖమ్మంమయూరిసెంటర్:** ఖమ్మం వచ్చిన వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిలను వైఎస్సార్ అభిమాని జల్లేపల్లి సైదులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షర్మిలకు స్వాగతం పలుకగా.. మొదటి నుంచి వైఎస్సార్ కుటుంబానికి అభిమానిగా ఉన్న ఆయనతో షర్మిల ఆత్మీయంగా మాట్లాడారు.

# భారీ ప్రదర్శనగా బయలుదేరిన రాయల

**కూసుమంచి/నేలకొండపల్లి/తిరుమలాయపాలెం:** హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పాలేరు అభ్యర్థిత్వం కోసం గురువారం దరఖాస్తు చేసేందుకు వెళ్తుండగా.. నేలకొండపల్లిలో ఎంపీటీసీ రేగూరి వాసవి హారతి పట్టి, తిలకం దిద్దగా.. ఆయన అనుచరులు భారీగా కార్లతో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఆయా మండలాల్లోని రాజీవ్‌గాంధీ, బీఆర్ అంబేడ్కర్, రామదాసు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాయల మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్‌దే విజయమని, తనకు పాలేరు టికెట్ తనకు కచ్చితంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీలు బొడ్డు బొందయ్య, కట్టికోల సుధాకర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, సాగర్‌రెడ్డి, గోళ్ల లింగయ్య, పత్తి నాగేశ్వరరావు, పోట్ల కిరణ్, సంద్ర వెంకటేశ్వర్లు, పాప్యానాయక్, మోహన్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, బోయిన వేణు, గురవయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, కట్టికోల నాగార్జున, యడవల్లి నాగరాజు, రవి, యడవల్లి తిరపయ్య, మారుతి కోటి, తదితరులు పాల్గొన్నారు.


కూసుమంచి: నాయకులు,కార్యకర్తలతో రాయల

## ఖమ్మం కాంగ్రెస్ టిక్కెట్‌కు చోటేబాబు దరఖాస్తు

**ఖమ్మం సహకారనగర్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఖమ్మం నియోజకవర్గానికి తనకు టిక్కెట్ ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ చోటేబాబు గురువారం హైదరాబాద్‌లో గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. గత 2018 అసెంబ్లీ ఎన్నికల సమయాన తన పేరును స్క్రీనింగ్ కమిటీ పరిశీలన చేయగా.. నాటి పొత్తుల్లో భాగంగా టీడీపీకి కేటాయించారని, ఈ సారి ఖమ్మం టిక్కెట్ తనకు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.


దరఖాస్తు చేసుకుంటున్న చోటేబాబు

# దాశరథి రంగాచార్యకు నివాళి

**ఖమ్మం మామిళ్లగూడెం:** తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు దాశరథి రంగాచార్య 95వ జయంతి సందర్భంగా జిల్లా శ్రీవైష్ణవ సంఘం ఆధ్వర్యాన ఖమ్మంలో గురువారం జరిగిన కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘాల పెద్దలు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తన అక్షర తూటాలతో తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన రంగాచార్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరింగంటి భార్గవా చార్యులు, కొదమసింహం రవి, కిరణ్‌కుమారాచార్యులు, శ్రీరాయపురం రామకృష్ణమాచార్యులు, కాందూరి ఆదిత్య సరస్వతి కుమార్, చాగంటి రామకృష్ణ, సరస్వతి భట్ల శ్రీధర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న బ్రాహ్మణ పెద్దలు

# ఐక్య ఉద్యమాలతో ఫాసిజాన్ని నిర్మూలిద్దాం..

**ఖమ్మంమయూరిసెంటర్:** రోజురోజుకు పెరుగుతున్న ఫాసిజాన్ని నిర్మూలించడం కోస కార్మికకర్షకలను సమీకరించి పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలు చేపట్టాలని విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ కార్యదర్శి రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఎన్నెస్పీ క్యాంపులో ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో వి.మనోహర్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాస్తూ ప్రజల మధ్య మత కల్లోలం పెంచి పోషిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో రాజదండాన్ని ప్రదర్శించటం అంటే ఏమిటో? భారత ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. అనంతరం ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పి.రంగారావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఈ మత ఉన్మాదంపై కలిసొచ్చే శక్తులన్నిటితో ప్రజాతంత్ర వాదులను ఐక్యం చేసి దేశాన్ని కాపాడే బాధ్యత కమ్యూనిస్టు విప్లవకారులపై ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేజీ రామచంద్ర, కె.రంగయ్య, గోకినేపల్లి వెంకటేశ్వర్లు, కె.రమ, గుమ్మడి నరసయ్య, చంద్ర అరుణ, చంద్రయ్య, గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, జి.రామయ్య, పుల్లయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేష్ పట్నాయక్

# 'శ్రావణ' సందడి షురూ..


కమాన్‌బజార్ రేల చెట్టు వద్ద కిక్కిరిసిన జనం

శ్రావణ మాసం, వరలక్ష్మీ వ్రతాల సందర్భంగా గురువారం సాయంత్రం నగరంలోని కమాన్ బజార్ కిక్కిరిసి పోయింది. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఉండడంతో వ్రతానికి అవసరమైన పూలు, గాజులు, అరటి కొమ్మలు, మామిడి తోరణాలు, కొత్త బట్టలు, కలుశాలు, పసుపు, కుంకుమ, లక్ష్మీదేవి పటాలు తదితర సామగ్రి కొనుగోలుకు మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో ద్విచక్రవాహనాలు, కార్లు, కలినడకన కమాన్ బజార్‌తో పాటు పరిసర ప్రాంతాలకు చేరుకోవటంతో రద్దీ నెలకొంది. రేలచెట్టు వద్ద ఉన్న నాలుగు బజార్ల కూడలిలో గంటకు పైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీనికి తోడు వాహనాల పార్కింగ్ కూడా ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించింది.

- ఖమ్మంగాంధీచౌక్